బీఆర్ఎస్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

పీర్జాదిగూడ, ఏప్రిల్ 15: బీఆర్ఎస్ పార్టీ బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి సూచించారు. సోమవారం పార్టీ కార్యాలయంలో మేయర్ అధ్యక్ష తన నిర్వహించిన నూతన సమన్వయ కమిటీల ఏర్పాటులో భాగంగా స్థానిక పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ పరిధిలోని 4వ డివిజన్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో చర్చించి డివిజన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డివిజన్ నూతన అధ్యక్షుడిగా యాసారం శ్రీనివాస్, ప్రధానకార్యదర్శిగా రాజేష్‌ఖన్నా, వర్కింగ్ ప్రెసిడెంట్ చుంచు మల్లి కార్జున్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులకు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీ ప్రతినిధులకు మేయర్ శుభాకాంక్షలు తెలిపారు.

పీర్జాదిగూడ 4వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నూతన కమిటీ ప్రతినిధులతో మేయర్ వెంకట్‌రెడ్డి

సమస్యలు పరిష్కరించాలని సీఎంకు వినతి



సీఎంను సన్మానిస్తున్న రాష్ట్ర రజక రిజర్వేషన్ సమితి అధ్యక్షులు గోపి

రామంతాపూర్, ఏప్రిల్ 15: రాష్ట్రంలో రజకులు ఎదుర్కొంటున్న సమస్యలపై సోమవారం రాష్ట్ర రజక రిజర్వేషన్ సమితి అధ్యక్షులు గోపి రజక సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వినతి పత్రం ఇచ్చారు. రజకులకు ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని కోరారు.ఇప్పటికే 17 రాష్ట్రాల్లో ఇది అమలువుందని గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం కేంద్రం పై ఒత్తిడి తేవాలన్నారు.ఎస్సీ జాబితా విషయమై అసెంబ్లీలో తీర్మానం చేయాలని కోరారు. సీఎం స్పందిస్తూ కాంగ్రెస్ కుల వృత్తి దారులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారని గోపి తెలిపారు.ఎస్సీ రిజర్వేషన్ విషయమై క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.

'మల్కాజిగిరి'లో బీఆర్ఎస్ గెలుపు తథ్యం

- కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలి
- హామీల అమలులో విఫలం..ప్రజలు ఆగ్రహం
- కార్యకర్తలకు నేతల దిశానిర్దేశం
- కార్యకర్తల సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే మర్రి, ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లో ఎంపీ ఎన్నికల సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, పక్కన ఎమ్మెల్యే మర్రి

మల్కాజిగిరి, ఏప్రిల్ 15: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు తథ్యమని ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం ఈస్ట్ ఆనంద్‌బాగ్, మౌలాలి, డివిజన్‌లలో ఎంపీ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ నాయకుల సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ ముఖ్యఅతిథుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయడంతోనే అధిక మెజార్టీతో గెలిచామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలుపరచక పోవడంతో ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో పేదల అభివృద్ధికి సంక్షేమ పథకాలు అమలుపరిచామన్నారు. ఎంపీ ఎన్నికలో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల మోసం గురించి ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జవహర్‌నగర్ కార్పొరేటర్ మురుగేష్, మాజీ కార్పొరేటర్ ఆకుల నర్సింగరావు, రావుల అంజయ్య, బద్దం పరశురాంరెడ్డి, జేపీసీ వెంకన్న, అమీనుద్దిన్, భాగ్యనందరావు, శైలేందర్, బాబురావు, ఖలీల్, చిన్నయాదవ్, శ్రీనివాస్‌గౌడ్, నవీన్‌గౌడ్, ప్రభాకర్‌గౌడ్, అంజి, ఓంకార్, శ్రీకాంత్, సుధాకర్, నరేష్, రామ్మోహన్, శంకర్, నర్సింగరావు, వెంకట్‌రెడ్డి, భారత్, కృష్ణ, విజయకుమారి, కవిత, వైశాలి, ఉమారెడ్డి, రజినీ, గీతగుప్త, లక్ష్మీఆనంద్, సుమలత, కమల, లక్ష్మి, పావని తదితరులు పాల్గొన్నారు.

కీసరగుట్టలో మహాన్యాస రుద్రాభిషేకం

స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం చేస్తున్న వేదపండితులు

స్వామివారి సేవలో ఏపీ సీఎస్, తెలంగాణ ఐజీలు

కీసర,ఏప్రిల్ 15: కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామికి సోమవారంగర్భాలయంలో వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారికి పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలను నిర్వహించారు. స్వామి వారిని భక్తులు దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఏర్పాట్లు చేశామని ఆలయ చైర్మన్ నాగలింగంశర్మ తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ సీఎస్ జవహర్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఐజీ నాగిరెడ్డి కీసరగుట్ట స్వామివారిని దర్శించుకున్నారు. చైర్మన్ నాగలింగం శర్మ, వేదపండితులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతర వారు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.చైర్మన్ వారిని శాలువాతో సత్కరించి వేదపండితుల చేత ఆశీర్వచనం చేయించారు. అనంతరం స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

కరాటే, కుంగ్‌ఫూలో విద్యార్థులు ప్రతిభ

ఉప్పల్, ఏప్రిల్ 15: కరాటే, కుంగ్‌ఫూలో హబ్సిగూడకు చెందిన విద్యార్థులు ప్రతిభను చాటారు. కూకట్‌పల్లిలో సంతోష్‌కుమార్, ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సౌత్ ఇండియా కరాటే, కుంగ్‌ఫూ ఛాంపియన్‌షిప్-2024 టోర్నమెంట్స్ నిర్వహించారు. ఈ పోటీల్లో హబ్సిగూడకు చెందిన కేడీఆర్ బిట్స్ థైక్వాండో అకాడమీ స్టూడెంట్స్ 3 బంగారు పతకాలు, 4 సిల్వర్ మెడల్స్ సాధించారు. ఈ మేరకు గ్రాండ్ మాస్టర్ కంటే సత్యశంకర్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మాస్టర్ దయాకర్, హేమంత్, సురేశ్ మాస్టర్లు, వేణు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి:ఎమ్మెల్యే

థి జిమ్ షార్క్ ఫిట్ ప్లైడ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్

ఉప్పల్, ఏప్రిల్ 15: ఆరోగ్య సంరక్షణపై అవగాహన పెంపొందించాల్సిన అవసరముందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఈ మేరకు చిలుకానగర్ డివిజన్‌లోని రాఘవేంద్రనగర్‌కాలనీలో థి జిమ్ షార్క్, ఫిట్ ప్లైడ్ సెంటర్‌ను కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని, ఫిట్‌నెస్ అనేది దినచర్యలో భాగం కావాలన్నారు. ఫిట్‌నెస్‌తో పాటు ఆహార అలవాట్లపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేతలు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎదుల్ల కొండల్‌రెడ్డి, కొకొండ జగన్, నిర్వాహకులు కీర్తినాయుడు, రవి రాథోడ్, శశాంక్, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

చలివేంద్రాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ రాజ్యలక్ష్మి

నేరేడ్‌మెట్, ఏప్రిల్ 15:వినాయకనగర్ చౌరస్తాలో దీనదయాళ్ సేవా కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి చలివేంద్రాన్ని కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు, సోమరెడ్డి, వెంకటేశ్, నరసింహమూర్తి, రామకృష్ణ, రవీంద్రనాథ్, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కాలనీలో యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్

నేరేడ్‌మెట్, ఏప్రిల్ 15: శ్రీకాలనీలోని చర్చిలో యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు నాయకులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయని కాంగ్రెస్‌కు ఓటెయ్యొద్దు

- సమస్యలను గాలికొదిలేసిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి
- 'రాగిడి' గెలుపునకు సమష్టిగా పనిచేయాలి
- సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

గౌతంనగర్‌లో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

నేరేడ్‌మెట్, ఏప్రిల్ 15: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని,అలాంటి వారికి ఓటు వేయొద్దని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఓటర్లకు సూచించారు. సోమవారం గౌతంనగర్ డివిజన్‌లోని కమ్యూనిటిహాల్‌లో బీఆర్ఎస్ నాయకులు బైరు అనిల్ అధ్యక్షతన మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్లమెంట్ సన్నాహక సమావేశం ఏర్పాటు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి నందికంటి శ్రీధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మరోసారి ప్రజలకు గారడి మాటలు చెప్పి మోసం చేసేందుకు వస్తుందని అన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించి కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అవుతున్నా ప్రజలకు ఒరిగిందేమీలేదని ఆరోపించారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలు, నాయకులు, సమిష్టిగా పని చేయాలని సూచించారు. పార్లమెంట్ బరిలో ఉన్న ఇతర పార్టీ అభ్యర్థులు ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చిన వారని,స్థానికుడైన రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపిస్తే ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటారని అన్నారు. తెలంగాణలో కరెంటు,నీరు లేకపోవడంతో పంటలు ఎండిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నా కాంగ్రెస్‌కు మాత్రం చీమ కుట్టినట్టు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీతారామయాదవ్, బీఆర్ఎస్ నాయకులు అంజయ్య, వెంకన్న, కృష్ణగౌడ్, మాజీ కౌన్సిలర్ పరమేశ్, మల్లికార్జున గౌడ్, రామయాదవ్, రాజు, రాములు, జస్వీర్‌సింగ్, అనితా, భాగ్యలక్ష్మి, పద్మ, లీలా, వాసు, నర్సింగ్‌రావు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉమియా మాతా విగ్రహ ప్రతిష్ఠ

పాల్గొన్న గవర్నర్ సీపీ రాధాకృష్ణన్, స్పీకర్ ప్రసాద్ కుమార్

గోసాయిగూడలో ఉమియా మాతా విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్

ఆలయంలో ప్రతిష్ఠించిన ఉమియా మాతా అమ్మవారు

మేడ్చల్ రూరల్, ఏప్రిల్ 15: మేడ్చల్ మండలంలోని పూడూర్ గ్రామ పంచాయతీ పరిధి గోసాయిగూడలో సోమవారంనిర్వహించిన శ్రీ ఉమియా మాతా విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు. గ్రామ శివారులో పాటిదర్ సమాజ్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన,ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా నాలుగు రోజుల నుంచి ఆలయ ప్రాంగణంలో చండీ, గణేశ్ హోమాలు, కలష్ పూజ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సోమవారం విగ్రహ ప్రతిష్ఠ అనంతరం గవర్నర్ ఆలయ ప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్, స్పీకర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు వారిని సన్మానించి ఆలయ నమూనా జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సతీమణి మల్లు నందిని, ఆలయ కమిటీ సభ్యులు కాంతిలాల్ పటేల్, హంసరాజ్ పటేల్, జయంత్ పటేల్, నానాలాల్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

కీసర, ఏప్రిల్ 15: కీసరలో మొరుగు భిక్షపతి, శివాజీనగర్‌కాలనీకి చెందిన దరుంగుల శివ ఇటీవల మృతిచెందారు. వారి కుటుంబాలను సోమవారం మాజీ ఎంపీ టీసీ బెలిదే రమేశ్‌గుప్త కలిసి పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ.5వేల చొప్పున ఆర్థిక సాయం చేశారు.

బీజేపీకి మద్దతు ఇవ్వండి

ఘట్‌కేసర్: దేశం అభివృద్ధి చెందాలంటే బీజేపీకి మద్దతు ఇవ్వాలని మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఉదయం ఘట్‌కేసర్‌లోని గురుకుల్ మైదానంలో మార్నింగ్ వాకర్స్‌ను కలిసి ఆయన ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి,ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి,మున్సిపాలిటీ అధ్యక్షుడు హన్‌మాన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

జవహర్‌నగర్, ఏప్రిల్ 15:మేడ్చల్ నియోజవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి సునీతా మహేందర్‌రెడ్డిల ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో సోమవారం కుతాడి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం కార్పొరేటర్ శ్రీకాంత్, నాయకుడు శ్రీకాంత్‌కు సీఎం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

జోరుగా ఎన్నికల ప్రచారం

ఉప్పల్, ఏప్రిల్ 15: మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు మద్దతుగా హబ్సిగూడలోని పలు ప్రాంతాల్లో బీజేపీ నేతలు ప్రచారం నిర్వహించారు. ఈమేరకు హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీశ్ ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో లతారెడ్డి, గీతా, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో కాంగ్రెస్..

ఉప్పల్, ఏప్రిల్ 15 : ఉప్పల్ మున్సిపల్ స్టేడియంలో మార్నింగ్‌వాకర్స్‌ను ఉప్పల్ కాంగ్రెస్‌పార్టీ నేతలు కలిశారు. ఈమేరకు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్‌పార్టీకి ఓటు వేసి గెలిపించాలని వాకర్స్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో నేతలు రఘుపతిరెడ్డి, గిరిబాబు, తౌఫిక్, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

చెరువులను ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 15 : చెరువులను ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసులను నమోదు చేయాలని, చెరువుల పరిరక్షణ కోసం కృషి చేయాలని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కూకట్‌పల్లి జోన్ కార్యాలయంలో జీహెచ్ ఎంసీ ఇంజినీరింగ్, టౌన్‌ప్లానింగ్, పారిశుధ్య విభాగాలు, నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... జోన్ పరిధిలోని చెరువుల ఆక్రమణలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. చెరువుల పరిసరాల్లో చెత్తాచెదారం వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఎస్ఈ చిన్నారెడ్డి, తాసీల్దార్ విజయ్‌కుమార్, సీపీ ఉమాదేవి, డీసీలు రమేశ్, కృష్ణయ్య, ఏఎంసీ శ్రీకాంత్‌రెడ్డి, ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ కోసం పోరాడే బీఆర్ఎస్‌నే గెలిపించండి

- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లిలో బీఆర్ఎస్ నేతల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, పక్కన ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 15: పార్లమెంట్‌లో తెలంగాణ హక్కుల కోసం పోరాడాలంటే మల్కాజిగిరిలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. సోమవారం కూకట్‌పల్లిలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతల సమావేశానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎన్నికల ఇన్‌చార్జి బేతి సుభాష్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ నాయకత్వంలో హైదరాబాద్ విశ్వనగరంగా అభివృద్ధి చెందిందని, కాలనీలు బస్తీలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు చేరుకున్నాయన్నారు. పదేండ్ల పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధిస్తే నాలుగు నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలు అష్టకష్టాలు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అసమర్థ పాలన, ప్రణాళిక లోపంతోనే ప్రజలకు తాగునీటి కష్టాలు వచ్చాయన్నారు. ప్రభుత్వం మారగానే మైనార్టీలకు రంజాన్ కానుకలు పోయాయని.. కల్యాణలక్ష్మి, షాదీముబారక్, దళితబంధు లాంటి పథకాలు అమలు చేయడం లేదని విమర్శించారు.

అన్నదమ్ముల్లా పోరాడుతాం..

సమాజానికి సేవలందించి ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తే కూకట్‌పల్లి అభివృద్ధికి అన్నదమ్ముల్లా పోరాడతామని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల నేతలు తెలంగాణ హక్కుల కోసం పోరాటం చేయరని పేర్కొన్నారు. అమలు సాధ్యం కాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సంతోష్, కార్యదర్శి ప్రభాకర్, బొట్టు విష్ణు, వాసుదేవరావు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ నవమికి ఏర్పాట్లు పూర్తి

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 15 : చారిత్రాత్మక కూకట్‌పల్లి రామాలయంలో శ్రీరామనవమికి అన్ని ఏర్పాట్లు చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నిర్వాహకులకు సూచించారు. సోమవారం రామాలయంలో ఎమ్మెల్యే కృష్ణారావు, ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు చేసి.. పండుగ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎండవేడిమిని దృష్టిలో ఉంచుకుని ఆలయంలో తాగునీటిని అందుబాటులో ఉంచి కూలర్లు ఏర్పాటు చేయా లన్నారు. వారి వెంట కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ రంగారావు, ఆలయ కమిటీ చైర్మన్ తులసీరావు తదితరులున్నారు.

కేపీహెచ్‌బీ కాలనీలో..

కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లోని లక్ష్మీగణపతి దేవాలయ వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం : కౌన్సిలర్

దుండిగల్, ఏప్రిల్ 15 : ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని బీఆర్ఎస్ నేత, దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో కౌన్సిలర్ కృష్ణను మర్యాదపూర్వకంగా కలిశారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరగాకౌన్సిలర్ సానుకూలంగా స్పందించారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

మేడ్చల్, ఏప్రిల్ 15: పేకాట ఆడుతున్న 13 మందిని ఎస్‌వోటీ పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే...మేడ్చల్ పట్టణ పరిధిలోని సూర్యనగర్‌లో ఆదివారం రాత్రి పేకాట ఆడుతున్నట్టు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్‌వోటీ పోలీసులు నిర్మాణంలో ఉన్న ఒక భవనంపై దాడి చేశారు. ఆ భవనంలో పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.44వేల నగదును, ఏడు మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌వోటీ పోలీసులు అదుపులోని తీసుకున్న వారిలో కామేశ్, దుర్గారావు, అశోక్, రామకృష్ణ, కొండయ్య, ధనుంజయరెడ్డి, వీర స్వామి ఉన్నారు. కాగా మేడ్చల్ పట్టణంలోని కింది బస్తీలో సోమవారం మధ్యాహ్నం ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నట్టు వచ్చిన సమాచారం మేరకు ఎస్‌వోటీ పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.84వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. శ్రీనివాస్ గౌడ్, దయాకర్ రెడ్డి, ఖాజా కలియోద్దీన్, మహ్మద్ యూసుఫ్, వికాస్‌కుమార్, రాము పట్టుబడిన వారిలో ఉన్నారు. అదుపులోకి తీసుకున్న వారికి ఎస్‌వోటీ పోలీసులు మేడ్చల్ పోలీస్‌లకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

కేపీహెచ్‌బీ కాలనీ 6వ ఫేజ్‌లో..

కేపీహెచ్‌బీ కాలనీ: గుట్టుచప్పుడు కాకుండా పేకాడుతున్న తొమ్మిది మందిని పోలీసులకు పట్టుకున్నారు. కేపీహెచ్‌బీ కాలనీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కేపీహెచ్‌బీ కాలనీ 6వ ఫేజ్‌లో ఆదివారం రాత్రి స్నేహితులంతా కలిసి పార్టీ చేసుకుంటూ.. పేకాడుతున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించి తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద 9 సెల్ ఫోన్‌లు.. రూ. 35 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

బీఆర్ఎస్ పాలనలో జరిగిన

అభివృద్ధిని ప్రజలకు వివరించాలి

కేపీహెచ్‌బీ కాలనీ : గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కూకట్‌పల్లిలో జరిగిన అభివృద్ధిని, పేదలకు అందిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపునకు కృషి చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నాయకులు, కార్యకర్తలను కోరారు. సోమవారం ఎమ్మెల్యే కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా